# మొదటి ఉద్వేగం-ఉత్తేజం..ప్రతిస్పందన-ఏడుపు

టెట్–డీఎస్సీ ప్రత్యేకం
సైకాలజీ



### వికాసంలోని వివిధ దశలు

- మానవ జీవితం ఏక సూక్ష్మ కణంగా ప్రారంభమై ఎన్నో మార్పులు చెంది వివిధ దశలు మారి వృద్ధాప్యంతో ముగుస్తుంది.
- ప్రతీ వికాస దశ కొన్ని నిర్దిష్టమైన వికాస లక్షణాలు కలిగి ఉంటుంది.

1) జనన పూర్వ దశ – ఫలదీకరణం నుంచి పుట్టుక వరకు
2) నవజాత శిశుదశ – పుట్టుక నుంచి 2వ వారం చివరి వరకు
3) శైశవదశ – 2వ వారం చివరి నుంచి 2 సం.ల చివరి వరకు
4) పూర్వ బాల్య దశ – 2 నుంచి 6 సం.ల వరకు
5) ఉత్తర బాల్య దశ – 6–10/12 సం.ల వరకు
6) యవ్వనారంభ దశ – 10/12–13/14 సం.ల వరకు
7) కౌమార దశ – 13/14 – 18 సం.ల వరకు
8) పూర్వ వయోజన దశ – 18–40 సం.ల వరకు
9) మధ్యవయసు దశ – 40–60 సం.ల వరకు
10) వృద్ధాప్య దశ – 60 సం.ల నుంచి మరణించే వరకు

- వ్యక్తులందరూ ఈ దశలను కచ్చితంగా ఒకే వయస్సులో చేరాలనే నియమం లేదు. కాబట్టి పై దశలకు ఎదురుగా సూచించిన వయస్సు దాదాపుగా ఉంటుంది.
- మనోవైజ్ఞానిక శాస్త్రవేత్తలు విభజించిన వివిధ వికాస దశల్లో సాధారణంగా పేర్కొనదగినవి.

జనన పూర్వ దశ
నవజాత శిశు దశ
శైశవదశ
బాల్యదశ – ఎ) పూర్వ బాల్యదశ
బి) ఉత్తర బాల్యదశ
యవ్వనారంభ దశ
కౌమార దశ
వయోజన దశ

- పెరుగుదల వికాసాల్లో వచ్చే మార్పులను శారీరక, మానసిక, సాంఘిక, ఉద్వేగ, నైతిక, భాషా వికాసాల రూపంలో విభజించి అధ్యయనం చేస్తాం.

### జనన పూర్వదశ

- ఈ దశ అండం ఫలదీకరణం చెందిన నాటి నుంచి 9 నెలలు వరకు అంటే శిశువు జన్మించే వరకు ఉంటుంది. దీన్ని మళ్లీ 3 దశలుగా విభజించవచ్చు.
  ఎ) బీజదశ బి) పిండదశ
  సి) భ్రూణ దశ

ఎ) **బీజదశ :** ఈ దశలో సంయుక్త బీజం బాహ్య పోషణ లేని కారణంగా గుండు సూది మొన పరిమాణంలో ఉండే జైగోట్ పరిమాణంలో మార్పు ఉండదు.
- ఈ జైగోట్ ఫాలోపియన్ ట్యూబ్ నుంచి గర్భాశయానికి చేరే సమయంలో ఎన్నో సార్లు విభజింపబడి 2 పొరలుగా ఏర్పడుతుంది.
- ఈ రెండు పొరల్లో పైపొర జరాయువు, నాభిరజ్జువు, ఆమ్నియాటిక్ సంచిగా మారి లోపలి పొర పిండంగా మారుతుంది.

బి) **పిండ దశ :** (2వ వారాంతం నుంచి 2 నెలల వరకు)
- ఈ దశలో పిండం (ఎంబ్రియో) చిన్న మనిషి ఆకారంలో ఉంటుంది.
- ఎక్కువ మార్పు మొదట తల భాగంలో జరిగి తర్వాత ఇతర భాగాల్లో జరుగుతుంది.
- శరీరంలోని బయట, లోపల ఉండే అన్ని ముఖ్య భాగాలు ఏర్పడతాయి.
- జరాయువు, నాభిరజ్జువు, ఆమ్నియాటిక్ సంచి బాగా అభివృద్ధి చెంది పిండానికి కావాల్సిన భద్రత ఆహారాన్ని అందిస్తాయి.
- ఈ దశ పూర్తయ్యే నాటికి పిండం 1 ¼ ఔన్సుల బరువు, 1½ అంగుళం పొడవు ఉంటుంది.

సి) **భ్రూణ దశ:** (2వ నెల అంతం నుంచి శిశువు జననం వరకు)
- ఈ దశలో కొత్త భాగాలేవీ ఏర్పడవు
- ఎంబ్రియో దశలో ఏర్పడిన భాగాలు బాగా అభివృద్ధి చెంది, 7వ నెల నాటికి పూర్తి పరిపక్వత చెందకుండా జన్మించినప్పటికీ బ్రతికేంత అభివృద్ధి చెందుతుంది.
- 9 నెలల నాటికి పూర్తికాలం పక్వత చెంది నవజాత శిశువుగా జన్మిస్తుంది.

### నవజాత శిశువు

- ఈ దశ శిశువు పుట్టినప్పటి నుంచి 2 వారాల వరకు ఉంటుంది.
- ఈ దశలో ప్రధానంగా శిశువు, జనన పూర్వ జననాంతర పరిసరాలకు సర్దుబాటు చేసుకుంటాడు.
- శ్వాసించడం, ఆహారం తీసుకోవడం, జీర్ణించుకోవడం, విసర్జించడం, శీతోష్ణస్థితి సర్దుబాటు లాంటివి శిశువు చేసుకొనే మొదటి సర్దుబాట్లు.
- శిశువులోని మొదటి ఉద్వేగం –ఉత్తేజం
- శిశువులోని మొదటి ప్రతిస్పందన – ఏడుపు
- పుట్టిన నాటికే పూర్తిగా అభివృద్ధి చెందే జ్ఞానేంద్రియం స్పర్శ (చర్మం)
- పుట్టకముందే అభివృద్ధి చెందే జ్ఞానేంద్రియం– వినికిడి
- అన్ని జ్ఞానేంద్రియాల్లో చివరిగా, నెమ్మదిగా జరిగేది– దృష్టి అత్యధికంగా జరిగేది– రుచి.
- వాసనలు గుర్తించడం మొదటి 2 గంటల్లో వికసిస్తుంది.

### శైశవదశ

- ఈ దశ కాలం 2వ వారం చివర నుంచి 2 సం,ల వరకు
- జీవితానికి పునాదిని ఏర్పరిచే దశ
- మొక్కై వంగనిది మానై వంగునా? అనే సామెతను సమర్థించే దశ

ఎ) **శారీరక వికాసం**
- సాధారణంగా నవజాత శిశువు పొడవు 18–20 అంగుళాలు, బరువు 6–8 పౌండ్లు
- శిశువు పుట్టినప్పుడు బరువు 2½ కేజీలు, నుంచి 3½ కేజీలు. 2 సం.లకు 10 కేజీలు అంటే నాలుగు రెట్లు ఉంటాడు
  6 నెలలకు మొదటి దంతం, ఒక సంవత్సరానికి 4 దంతాలు 2 సం.లు నిండే నాటికి 16 దంతాలు (8+8) వస్తాయి. ఇవి పాలు తాగే వయస్సులో వస్తాయి కాబట్టి వీటినే పాలదంతాలు అంటారు.
- మెదడు పరిమాణం అధికంగా పెరుగుతుంది.
- 4 నుంచి 5 నెలల్లో బోర్లాపడటంతో ప్రారంభమై పాకడం, కూర్చోవటం, నిలబడటం, నడవటం లాంటి చలన కౌశలాలు ప్రారంభమవుతాయి.
- ఈ దశలో చివరకు తల్లిపాలకు బదులుగా ప్రత్యామ్నాయ ఆహారం తీసుకుంటారు.
- ఈ దశలో శారీరక పెరుగుదల అత్యంత వేగంగా జరుగుతుంది.

బి) **మానసిక వికాసం:**
- ఈ దశలో సంవేదనలు, అవధానం ప్రత్యక్షంగా అభివృద్ధి చెందుతాయి.
- జ్ఞానేంద్రియ వికాసం జరుగుతుంది.
- మొదటి నెల రోజులు తర్వాత రంగులు, కాంతి మధ్య భేదం తెలుసుకుంటారు.
- 3,4 నెలలకు తల్లిని గుర్తించి స్పందిస్తారు.
- సృజనాత్మకత అభివృద్ధి చెందడం ప్రారంభమవుతుంది.
- పరిమాణం (size) సమయం (కాలం) వంటి భావనలు తక్కువగా ఏర్పడతాయి.
- ప్రాణంతో ఉన్న వాటి లక్షణాలను ప్రాణం లేని వాటికి ఆపాదిస్తారు.
- నార్సిజం (శిశువు తనని తాను ప్రేమించుకోవడం) అనే లక్షణం కనిపిస్తుంది.

సి) **ఉద్వేగ వికాసం**
- అన్ని వికాసాల్లో ముందుగా ఏర్పడే వికాసం ఉద్వేగ వికాసం
- శిశువులో కనిపించే మొదటి ఉద్వేగమైన ఉత్తేజం.
- 3 నెలల వయస్సులో
  1) సంతోషం,
  2) దుఃఖంగా విభజించబడతాయి.
- మూర్త, అమూర్త వస్తువులకు, విషయాలకు భయపడని దశ
- ఉద్వేగ ప్రతిస్పందనల్లో భిన్నత్వం, తులనాత్మకంగా ఉద్వేగాలు మార్పు చెందడం జరుగుతాయి.
- వాట్సన్ ప్రకారం ప్రాథమికంగా ఏర్పడే 3 ఉద్వేగాలు – సంతోషం, భయం, కోపం

### సాంఘిక వికాసం

- సాంఘిక వికాసం మొదట తల్లి నుంచి ప్రారంభమవుతుంది.
- 7–8 నెలల్లో అనుకరణ ప్రారంభమవుతుంది.
- 1 సం.నికి ఇతరులు చేసే వద్దు– వద్దు అనే సంకేతాలను అర్థం చేసుకొని ప్రతిస్పందిస్తారు.
- ఈ దశలో ఎక్కువగా ఏడ్చేవారు భవిష్యత్తులో కోపిష్టిగా మారతారు.
- ఈ దశలో సంతోషంగా ఉన్న శిశువులు సాంఘికంగా చక్కగా సర్దుబాటు చేసుకుంటారు.
- ఈ దశలో సాంఘిక వికాసం కుటుంబానికి మాత్రమే పరిమితం.
- ఈ దశలో కనిపించే క్రీడ– ఏకాంతర క్రీడ (1 ½ నుంచి 2 సం.ల మధ్యలో)

**ఏకాంతర క్రీడ :** శిశువు కొన్ని ఆట వస్తువులతో ఒంటరిగా ఆడుకోవటం, ఎవరైనా తన ఆట వస్తువును పట్టుకుంటే ఒప్పుకోరు.
- వ్యక్తిగతంగా, సాంఘిక సర్దుబాటుల పరంగా ఇది క్లిష్టమైన దశ.

**నైతిక వికాసం :** ఈ దశలో శిశువుకి అంతరాత్మ ఉండదు కావున నైతిక వికాసం ఉండదు.
- శిశువులు నైతికంగా కంటే అనైతికంగానే ఎక్కువగా ఉంటారు.
- నైతిక వికాసం అభివృద్ధి చెందకపోవడానికి కారణం శిశువులో ప్రజ్ఞా వికాసం తక్కువగా ఉండటం.

### భాషా వికాసం

- ఇతరులతో మనం మన భావాలను పంచుకొనే పరికరమే – భాష
- పిల్లలతో భాషా వికాసం కింద తెలిపిన దశల్లో జరుగుతుంది.
- 2) పూర్వ భాషా దశ
- ఈ దశలో శిశువు తనకు ఇష్టం వచ్చిన రీతిలో శబ్దాలు చేస్తాడు. మొదట శిశువుకు భాష తెలీదు.
- శిశువు పుట్టగానే ఏడవడం భాషా వికాసానికి మొదటి సూచన

**ముద్దు పలుకుల దశ :** ఈ దశ 4 నుంచి 12 నెలల మధ్య ఉంటుంది.
- శిశువు తల్లిదండ్రులను తన చుట్టూ ఉన్న పరిసరాలను, ఇతర వ్యక్తులకు గమనించి కొన్ని శబ్దాలను చేస్తాడు. వీటికి సరైన అర్థం ఉండదు.

**శబ్దానుకరణ దశ:** ఈ దశ 1 నుంచి 1 ½ సంవత్సరం మధ్య జరుగుతుంది.
- శిశువు అనుకరణ ద్వారా , నిబంధనం ద్వారా భాషాభివృద్ధి జరుగుతుంది.
- శిశువుకు సంభాషణ సంసిద్ధత ఏర్పడటానికి సుమారు 1 ½ సంవత్సరం పడుతుంది. కానీ కొంతమంది శిశువుల్లో ఇది 1 సం.నాటికే ఏర్పడవచ్చు.

**శబ్ద గ్రాహ్యక దశ**
- ఈ దశ 5–10/ 12 సం.ల వరకు ఉంటుంది.
- శబ్దాలను గ్రహించి వాటికి ప్రతిస్పందించడం జరుగుతుంది.
- పదజాలం పద ధారాళత పెరుగుతుంది.
- బాలురు కంటే బాలికల్లో భాషా వికాసం త్వరగా జరుగుతుంది. బాలికలు బాలుర కంటే ఎక్కువ పదజాలం ఉపయోగిస్తారు.
- శిశువు మాట్లాడటం అనే ప్రక్రియ 3 కృత్యాలతో కూడినది.

1) **ఉచ్చరణ :** దీనిలో పెద్దలను చూసి, యత్నదోష పద్ధతి ద్వారా మాటలను అనుకరించడం
- **పదజాల నిర్మాణం:** శిశువు నామవాచకాలను నేర్చుకున్న తర్వాత క్రియాపదాలను నేర్చుకోవడం.
- **వాక్యాల్లో మాట్లాడటం:** 12 నుంచి 18 నెలల మధ్యలో 3, 4 మాటలతో కూడిన వాక్యాలు మాట్లాడతారు.

**శివపల్లి**
**సైకాలజీ ఫ్యాకల్టీ**
**టీఎస్, ఏపీ**
**ఏకేఆర్ స్టడీ సర్కిల్**



### విద్య, ఉద్యోగ సమాచారం

## టెక్నికల్ ఎంట్రీ స్కీం

**ఇండియన్ ఆర్మీలో 52వ 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీం కోర్సు ప్రకటన విడుదలైంది.**

- టెక్నికల్ ఎంట్రీ స్కీం 52వ కోర్సు– జనవరి 2025
- **మొత్తం ఖాళీలు:** 90
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులతో ఇంటర్ (ఎంపీసీ)తోపాటు జేఈఈ మెయిన్స్–2024లో క్వాలిఫై అయి ఉండాలి. నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కలిగి ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 13
- **వెబ్‌సైట్:** https://joinindianarmy.nic.in

## సీనియర్ రెసిడెంట్స్..

**చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 119
- **పోస్టులు:** సీనియర్ రెసిడెంట్స్, జూనియర్/సీనియర్ డెమాన్‌స్ట్రేటర్స్, సీనియర్ మెడికల్ ఆఫీసర్
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** మే 19
- **వెబ్‌సైట్:** https://pgimer.edu.in

## ఐఐఎస్సీలో బీటెక్

**బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ)లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.**

- **కోర్సు:** బీటెక్ (మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్)
- **మొత్తం సీట్లు:** 52
- **అర్హతలు:** ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు జేఈఈ అడ్వాన్స్‌డ్ స్కోర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 17
- **వెబ్‌సైట్:** https://iisc.ac.in

## ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్


పోటీ పరీక్షల ప్రత్యేకం
- డీఎస్సీ : పీఐఈ

గ్రూప్స్ : జనరల్ స్టడీస్

---

**గ్రూప్స్ ప్రత్యేకం (జన్యుశాస్త్రం)**

# జన్యు తుల్య సిద్ధాంతం దేని లింగ నిర్ధారణను వివరిస్తుంది?




1. పితృత్వ, మాతృత్వ సందేహాలను దేని ద్వారా పరిష్కరించవచ్చు?
   1) పీసీఆర్ 2) ఒలేషన్
   3) డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్
   4) ఖండీభవనం
2. కింది ప్రక్రియ దొంగలు, హంతకులను, మానభంగం చేసిన వారిని గుర్తించడానికి దోహదపడుతుంది?
   1) జన్యు ప్లైసింగ్
   2) కంప్యూటర్ విజ్ఞానం
   3) డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్
   4) జన్యు క్లోనింగ్
3. డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్‌కు రూపకల్పన చేసిన వారు ఎవరు?
   1) అలెక్ జెఫ్రీస్
   2) ఫ్రెడరిక్ సాంగర్
   3) నికోలస్
   4) ఫ్రెడరిక్ విలియమ్స్
4. డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అంటే?
   1) డీఎన్ఏ నమూనాల పరమాణు విశ్లేషణ
   2. డీఎన్ఏ నమూనాలను ఇంప్రింటింగ్ ద్వారా విశ్లేషించడం
   3) డీఎన్ఏ నమూనాలను పరమాణు స్థాయిలో విశ్లేషించడం
   4) వ్యక్తుల వేలి ముద్రలను గుర్తించడం
5. మానవుడిలో ఉండే జన్యువుల సంఖ్య సుమారుగా?
   1) 20,000 2) 2,000
   3) 30,000 4) 1,002
6. మానవుడి 1వ క్రోమోజోమ్ అధిక సంఖ్యలో జన్యువులను కలిగి ఉంటుంది. అయితే 1వ క్రోమోజోమ్ కలిగి ఉండే జన్యువుల సంఖ్య?
   1) 2,968 2) 1,024
   3) 928 4) 6,731
7. అతి తక్కువ సంఖ్యలో జన్యువులను కలిగి ఉండే క్రోమోజోమ్ ఏది?
   1) 2వది 2) 21వది
   3) X–క్రోమోజోమ్
   4) Y–క్రోమోజోమ్
8. క్రై–డు–చాట్ సిండ్రోమ్‌కు గల మరో పేరు?
   1) 6P మైనస్ సిండ్రోమ్
   2) 5P మైనస్ సిండ్రోమ్
   3) 8P మైనస్ సిండ్రోమ్
   4) 11P మైనస్ సిండ్రోమ్
9. పటౌ సిండ్రోమ్‌కు కారణం ఏది?
   1) 13వ క్రోమోజోమ్ ట్రైసోమి
   2) 13వ క్రోమోజోమ్ మోనోసోమి
   3) 12వ క్రోమోజోమ్ ట్రైసోమి
   4) 12వ క్రోమోజోమ్ మోనోసోమి
10. ఎడ్వర్డ్ సిండ్రోమ్‌కు కారణం ఏది?
    1) 18వ క్రోమోజోమ్ మోనోసోమి
    2) 22వ క్రోమోజోమ్ ట్రైసోమి
    3) 18వ క్రోమోజోమ్ ట్రైసోమి
    4) 9వ క్రోమోజోమ్ ట్రైసోమి
11. డౌన్ సిండ్రోమ్‌కు కారణం ఏది?
    1) 21వ క్రోమోజోమ్ ట్రైసోమి
    2) 22వ క్రోమోజోమ్ టెట్రాసోమి
    3) 9వ క్రోమోజోమ్ పాలిసోమి
    4) 21వ క్రోమోజోమ్ మోనోసోమి
12. ఏ క్రోమోజోమ్ మోనోసోమి వల్ల టర్నర్స్ సిండ్రోమ్ కలుగుతుంది?
    1) 22వ జత 2) 23వ జత
    3) 13వ జత 4) 10వ జత
13. టర్నర్ సిండ్రోమ్‌లోని మొత్తం క్రోమోజోమ్‌ల సంఖ్య ఎంత?
    1) 44 2) 45
    3) 46 4) 47
14. టర్నర్స్ సిండ్రోమ్ కారియోటైప్ ఏది?
    1) 22+XX 2) 22+XXY
    3) 44+XXX 4) 44+XXY
15. క్లైన్‌ఫెల్టర్ సిండ్రోమ్ కారియోటైప్?
    1) 22+XX 2) 22+XXY
    3) 44+XXX 4) 44+XXY
16. క్లైన్‌ఫెల్టర్ సిండ్రోమ్‌లోని మొత్తం క్రోమోజోమ్‌ల సంఖ్య?
    1) 44 2) 45
    3) 46 4) 47
17. మానవుడిలో లైంగిక క్రోమోజోమ్ ట్రైసోమి దేన్ని కలిగిస్తుంది?
    1) డౌన్ సిండ్రోమ్
    2) క్లైన్‌ఫెల్టర్ సిండ్రోమ్
    3) టర్నర్స్ సిండ్రోమ్
    4) పీకేయూ
18. ఒక క్రోమోజోమ్ సమూహం నుంచి ఒకటి లేదా అనేక క్రోమోజోమ్‌ను కోల్పోతే ఆ లక్షణాన్ని ఏమంటారు?
    1) ఏన్యూప్లాయిడీ 2) యూప్లాయిడీ
    3) పాలీప్లాయిడీ 4) డిప్లాయిడీ
19. ఏన్యూప్లాయిడీ దేని వల్ల కలుగుతుంది?
    1) క్రోమోజోముల అవియోజనం
    2) క్రోమోజోముల విభజన
    3) జన్యువుల తొలగింపు
    4) జన్యువుల కూడిక
20. మోనోసోమిని ఏవిధంగా సూచిస్తారు?
    1) 2n+1 2) 2n+2
    3) 2n–1 4) 2n–2
21. ట్రైసోమిని ఏవిధంగా సూచిస్తారు?
    1) 2n+1 2) 2n+2
    3) 2n–1 4) 2n –2
22. సిస్టిక్ ఫైబ్రోసిస్‌కు కారణమైన జన్యువు దేనిపై ఉంటుంది?
    1) 8వ క్రోమోజోమ్
    2) 7వ క్రోమోజోమ్
    3) 14వ క్రోమోజోమ్
    4) 9వ క్రోమోజోమ్
23. దేని అపసవ్యతల వల్ల ఆల్ఫా తలసేమియా కలుగుతుంది?
    1) హిమోగ్లోబిన్‌లోని బీటా శృంఖలంలో
    2) హిమోగ్లోబిన్‌లోని ఆల్ఫా శృంఖలంలో
    3) హిమోగ్లోబిన్‌లోని ఆల్ఫా, బీటా శృంఖలంలో
    4) ఏదీ కాదు
24. దేనిలో అపసవ్యతల వల్ల బీటా తలసేమియా కలుగుతుంది?
    1) హిమోగ్లోబిన్‌లోని బీటా శృంఖలంలో
    2) హిమోగ్లోబిన్‌లోని ఆల్ఫా శృంఖలంలో
    3) హిమోగ్లోబిన్‌లోని ఆల్ఫా, బీటా శృంఖలంలో
    4) ఏదీ కాదు
25. హిమోగ్లోబిన్(బీటా) గొలుసులోని గ్లుటామిక్ ఆమ్లం దేనితో ప్రతిక్షేపించబడటం వల్ల కొడవలి కణ రక్త హీనత కలుగుతుంది?
    1) ఐసోగ్లుటామిక్ ఆమ్లం
    2) మాలిక్ ఆమ్లం
    3) వాలీన్
    4) మిథియోనిన్
26. కొడవలి కణ రక్త హీనతకు కారణమైన యుగ్మ వికల్పాలు ఏ క్రోమోజోమ్‌పై ఉంటాయి?
    1) 1వ 2) 11వ
    3) 10వ 4) 13వ
27. హీమోఫీలియా–A దేని లోపం వల్ల కలుగుతుంది?
    1) స్కందన కారకం –VIII
    2) స్కందన కారకం – IX
    3) స్కందన కారకం – X
    4) స్కందన కారకం – XI
28. హీమోఫీలియా–B దేనిలోపం వల్ల కలుగుతుంది?
    1) స్కందన కారకం –VIII
    2) స్కందన కారకం – IX
    3) స్కందన కారకం – X
    4) స్కందన కారకం – XI
29. హీమోఫీలియా–C దేని లోపం వల్ల కలుగుతుంది?
    1) స్కందన కారకం –VIII
    2) స్కందన కారకం – IX
    3) స్కందన కారకం – X
    4) స్కందన కారకం – XI
30. ఏక జన్యు జనిత వ్యాధులను ఏమంటారు?
    1) క్రోమోజోమల్ అపస్థితులు
    2) మెండేలియన్ అపస్థితులు
    3) హార్మోనల్ అపస్థితులు
    4) పోషణాపరమైన అపస్థితులు
31. మానవుల్లో పాట్రాన్ బట్టతల దేనికి ఉదాహరణ?
    1) X – సహలగ్న అనువంశికత
    2) Y సహలగ్న అనువంశికత
    3) లింగ ప్రభావిత అనువంశికత
    4) లింగ పరిమిత అనువంశికత
32. లింగ–పరిమిత లక్షణాలను నియంత్రించేవి?
    1) Y – సహలగ్న అనువంశికత
    2) XY – సహలగ్న అనువంశికత
    3) X – సహలగ్న బహిర్గత అనువంశికత
    4) దైహిక క్రోమోజోమ్‌ల అనువంశికత
33. స్త్రీలలో స్తనాలు అభివృద్ధి చెందటం, క్షీర ఉత్పత్తి దేనికి ఉదాహరణ?
    1) లింగ పరిమిత అనువంశికత
    2) లింగ ప్రభావిత అనువంశికత
    3) X – సహలగ్న అనువంశికత
    4) Y– సహలగ్న అనువంశికత
34. వర్ణాంధత్వం, హీమోఫీలియా, డుచెన్న కండర క్షీణతలు ఏ లక్షణాన్ని చూపిస్తాయి?
    1) Y– సహలగ్న అనువంశికత
    2) X– సహలగ్న అంతర్గత అనువంశికత
    3) XY– సహలగ్న బహిర్గత అనువంశికత
    4) X– సహలగ్న బహిర్గత అనువంశికత
35. ఫోలిక్యులార్ హైపర్‌ట్రైకోసిస్, ఇన్‌కాంటినెంటియా పిగ్మెంట్‌లు ఏ లక్షణాన్ని చూపిస్తాయి?
    1) Y– సహలగ్న అనువంశికత
    2) X– సహలగ్న అంతర్గత అనువంశికత
    3) XY– సహలగ్న బహిర్గత అనువంశికత
    4) X– సహలగ్న బహిర్గత అనువంశికత
36. హైపర్ ట్రైకోసిస్(బాహ్య చెవి అంచున రోమాలు), పార్కుపైన్ పురుషుడు(దేహంపై నిటారుగా రోమాలుండటం) ఏ లక్షణాన్ని చూపిస్తాయి?
    1) Y– సహలగ్న అనువంశికత
    2) X– సహలగ్న అంతర్గత అనువంశికత
    3) XY– సహలగ్న బహిర్గత అనువంశికత
    4) X– సహలగ్న బహిర్గత అనువంశికత
37. హాలాండ్రిక్ జన్యువులు దేనిపై ఉంటాయి?
    1) దైహిక క్రోమోజోమ్
    2) X– క్రోమోజోమ్
    3) Y – క్రోమోజోమ్
    4) 9వ క్రోమోజోమ్
38. తేనె పట్టులో మగ ఈగలను ఎలా పిలుస్తారు?
    1) కూలీలు 2) డ్రోనులు
    3) రాణి 4) రక్షణకారులు
39. తేనెటీగల్లో కనిపించే ఏక ద్వయస్థితిక రకపు లింగ నిర్ధారణలో ఫలదీకరణం చెందని అండం దేనిగా అభివృద్ధి చెందుతుంది?
    1) శ్రామిక ఈగ 2) ఆడ ఈగ
    3) డ్రోన్ 4) రాణి ఈగ
40. తేనెటీగల్లో కనిపించే ఏకద్వయస్థితిక రకపు లింగ నిర్ధారణలో ఫలదీకరణ చెందిన అండం దేనిగా అభివృద్ధి చెందుతుంది?
    1) పురుష జీవి 2) స్త్రీ జీవి
    3) డ్రోన్‌లు 4) వంధ్యజీవి
41. ఏకద్వయస్థితిక రకం లింగ నిర్ధారణ ఏ 3 రకాల కీటకాల్లో కనిపిస్తుంది?
    1) తేనెటీగలు, సీతాకోక చిలుకలు, చీమలు
    2) తేనెటీగలు, మిడతలు, కందిరీగలు
    3) తేనెటీగలు, చీమలు, కందిరీగలు
    4) తేనెటీగలు, చీమలు, చెద పురుగులు
42. X – క్రోమోజోమ్ క్రియారహితం కావడాన్ని ఏమంటారు?
    1) పర్మియేషన్ 2) లయోనైజేషన్
    3) భార దేహాలు
    4) ఆమ్నియో సెంటసిస్
43. జన్యు తుల్య సిద్ధాంతం దేని లింగ నిర్ధారణను వివరిస్తుంది?
    1) చేప 2) డ్రోసోఫిలా
    3) తేనెటీగలు 4) కందిరీగలు
44. మానవ శుక్రకణం కారియోటైప్ ఏది?
    1) 22+ X లేదా 22
    2) 22+ X లేదా 22Y
    3) 22+ Y లేదా 22
    4) 22+ Z లేదా 22 + W
45. మానవ శుక్రకణంలో ఉండే లైంగిక క్రోమోజోమ్‌ల సంఖ్య?
    1) 2 2) 23 3) 1 4) 46
46. మానవ శుక్రకణంలో ఉండే దైహిక క్రోమోజోమ్‌ల సంఖ్య?
    1) 23 2) 22
    3) 44 4) 46
47. సాధారణ స్త్రీ కారియో టైప్ ఏది?
    1) 44A+ XY 2) 44A + XX
    3) 44A+XXX 4) 44A+ XXY
48. మానవ అండకణంలో ఉండే లైంగిక క్రోమోజోమ్‌ల సంఖ్య?
    1) 2 2) 23 3) 1 4) 46
49. మానవ అండకణంలో ఉండే దైహిక క్రోమోజోమ్‌ల సంఖ్య?
    1) 23 2) 22 3) 44 4) 46
50. మానవుల్లో Y– క్రోమోజోమ్‌ల సంఖ్య?
    1) 1 2) 2 3) 4 4) 6
51. స్త్రీలలోని X– క్రోమోజోమ్‌ల సంఖ్య?
    1) 2 2) 4 3) 6 4) 8
52. లింగ నిర్ధారణకు దోహదపడే క్రోమోజోమ్‌లు ఏవి?
    1) ఆటోజోమ్‌లు 2) అల్లోజోమ్‌లు
    3) ప్లియోజోమ్‌లు 4) పాలిజోమ్‌లు
53. జంతువుల్లో లైంగిక క్రోమోజోమ్‌లు కాని ఇతర క్రోమోజోమ్‌లు ఏవి?
    1) ఆటోజోమ్‌లు 2) అల్లోజోమ్‌లు
    3) పాలిజోమ్‌లు 4) ప్లియోజోమ్‌లు

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 3 | 3. 1 | 4. 1 |
| 5. 3 | 6. 1 | 7. 4 | 8. 2 |
| 9. 1 | 10. 3 | 11. 1 | 12. 2 |
| 13. 2 | 14. 4 | 15. 4 | 16. 4 |
| 17. 2 | 18. 1 | 19. 1 | 20. 3 |
| 21. 1 | 22. 2 | 23. 2 | 24. 1 |
| 25. 3 | 26. 2 | 27. 1 | 28. 3 |
| 29. 4 | 30. 2 | 31. 3 | 32. 1 |
| 33. 1 | 34. 2 | 35. 3 | 36. 1 |
| 37. 3 | 38. 2 | 39. 3 | 40. 2 |
| 41. 3 | 42. 2 | 43. 2 | 44. 2 |
| 45. 3 | 46. 2 | 47. 2 | 48. 3 |
| 49. 2 | 50. 1 | 51. 1 | 52. 2 |
| 53. 1 | | | |

Dr.Modala Mallesh
Subject Expert
Palem, Nakrekal,
Nalgonda
Ph.9989535675

